కర్నూలు | నంద్యాల
వార్త
2 ఫిబ్రవరి , 2025 ఆదివారం పేజీలు 4

## పింఛనుదారులకు.. పెన్షన్లను అందచేసిన జిల్లా కలెక్టర్

**దేవనకొండ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఫిబ్రవరి మాసంలో జిల్లాలో అర్హులైన 2లక్షల39వేల332మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.102.89కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా అన్నారు. శనివారం దేవనకొండ మండలం కరివేముల గ్రామ సచివాలయ పరిధిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కిడ్నీ వ్యాధిగ్రస్తులైన గుర్రంకిరణ్,గిరిధర్,వైకల్యం పెన్షన్ రాజ గోపాల్, వృద్దాప్య పెన్షన్ రంగన్న,వితంతువు పెన్షన్ జయమ్మల ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ పెన్షన్ మొత్తాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కిడ్నీ వ్యాధిగ్రస్తులైన గుర్రం కిరణ్,గిరిధర్‌లకు పెన్షన్ అందచేస్తూ వారి బాగోగులు తెలుసుకున్నారు. వైద్యసేవలు ఎక్కడ చేయించు కుంటు న్నారు? వారంలో ఎన్నిసార్లు చేయించు కుంటున్నారు? ఆరోగ్యశ్రీ కింద చేయించుకుంటున్నారా..?అని కిరణ్, గిరిధర్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద గౌరిగోపాల్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుంటున్నామని వారంలో మూడు లేదా నాలుగుసార్లు ట్రీట్మెంట్ చేయించుకు నేందుకు వెళ్తామని,ఆరోగ్యశ్రీ కింద డయాలసిస్ చేస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. అలాగే వైకల్యం పెన్షన్ రాజగోపాల్, వితంతువు పెన్షన్ జయమ్మలకు పెన్షన్ అందచేస్తూ పెన్షన్ ప్రతి నెల 1వ తేదీన సమయానికి పెన్షన్ అందిస్తున్నారా..? అని కలెక్టర్ ఆరాతీశారు. అనంతరం గ్రామ సర్పంచ్ రంగమ్మ మరిది శ్రీనివాసులుతో మాట్లాడుతూ వ్యవసాయం గురించి ఆరాతీశారు. సచివాలయ భవన నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని గ్రామానికి లక్ష లీటర్ల సామర్థ్యంతో కూడిన ఓవర్‌హెడ్ ట్యాంక్ కావాలని,గ్రామంలో కొత్త కాలనీలు



ఉన్నాయని వాటికి సిసిరోడ్లు కావాలని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్,డిఆర్‌డిఏ పిడి శివ,నాగలీల,డిప్యూటీ తహశీల్దార్ సుదర్శనం,ఇంచార్జ ఎంపిడిఓ సూర్య నారాయణ,వెలుగు ఏపిఎం నరసన్న,విఆర్ఓ రాజన్న, పంచాయతీ కార్యదర్శి విమల,టిడిపి నాయకులు వీరేష్,గిడ్డయ్యగౌడ్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం..!

**: సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తాం**

**: ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్**

**కర్నూలు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**



కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా విక్రాంత్ పాటిల్ జల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడతామ న్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల జరిగే నేరాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలు చేధించడం, కట్టడితో పాటు , సైబర్ నేరాల నివారణకు అవగాహన చర్యలు తీసుకుంటామన్నారు. డిజిటల్ అరెస్టు, ఆధార్ కార్డు నెంబర్ తో మోసాలు , క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామనే సైబర్ మోసాల పట్ల ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ మోసాల విడియో క్లిప్పింగ్స్‌ను కళాశాల, పాఠశాలల అధ్యాపకులు, మహిళ పోలీసులు, మీడియా ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో సిఎస్ ఆర్ నిధులతో సిసి కెమెరాల నిఘాను పెంచుతామన్నారు. ఏ చిన్న పాటి సంఘటన జరిగిన కేసులు ఛేదించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయన్నారు. నేరాల నివారణ లో జిల్లా పోలీసుశాఖ కు జిల్లా ప్రజలు మరియు మీడియా వారు తమ వంతు సహకారం అందించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లాఎస్పీ సమావేశం నిర్వహించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసి దిశా నిర్ధేశం చేశారు. నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డీస్పీలు , సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది నూతన జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెళ్లి పీటలు..!

**"పెళ్లి పీటలు ఎక్కి..మూడు ముళ్లతో ఒక్కటయ్యేందుకు నిశ్చితార్థం జరిగిన జంటలు ఎదురు చూస్తున్న మాఘమాసం వచ్చేసింది.. ముఖ్యంగాప్రతి ఒక్కరి జీవితంలో పెళ్లి అనేది ఒక ముఖ్యమైన, మహోన్నతమైన ఘట్టం.. ఇది ఇద్దరు వ్యక్తులు కలిసి జంటగా మారడమే కాదు..జీవితపయనంలో రెండు కుటుంబాలు కలిసి ఆనందంగా ప్రయాణించడం.. ఇంత ముఖ్య విషయమైన పెళ్లికి హిందూ సాంప్రదా యంలో చాలా విశిష్టతఉంది.. అందుకే జ్యోతిష్యశాస్త్రం సం ప్రకారం వివాహానికి మంచి ముహూర్తం చూసుకుంటారు.. గ్రహాలు, నక్షత్రాలు, పంచగం ప్రకారం 2025లో వివాహానికి చాలా అనుకూలమైన తేదీలు ఉన్నట్లు పురోహితులు తెలుపుతున్నారు.. ఈ తేదీలు వైవాహిక జీవితాన్ని విజయవంతం చేయడానికిమాత్రమే కాకుండా కొత్తగా పెళ్లయిన జంటల జీవితం పరస్పర ప్రేమ, ఆప్యాయతలతో ఆనందంగా సాగేలా చేస్తాయని వేద పండితులుతెలుపుతున్నారు"..**



- మాఘమాసం మంచి ముహూర్తం తెచ్చేసింది..
- నేటి నుంచి నెల రోజుల పాటు వివాహాల సీజన్..
- ఒక్కటికానున్న వందలాది జంటలు..

**కోసిగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

**మాఘమాసం మంచి ముహూర్తం:**

పెళ్లికి చక్కటి ముహూర్త బలం ఉండే నెల ఏదీ అంటే ఎవరైనా ఠక్కున చెప్పేది మాఘ మాసమే.. ఈ మాసంలో ఉన్న బలమైన ముహూర్తాలుమరేమాసంలో ఉండవని పండితులు, పురోహితులు చెబుతున్నారు.. అందుకే ఈ మాసానికి అందరూ అంతటి ప్రాధాన్యత ఇస్తారు.. ఈ మాసంలోబలమైన ముహూర్తాలలో పెళ్లిళ్లు చేసుకుంటే దాంపత్య జీవితం నిండు నూరేళ్లతో పాటు సుఖ సంతోషాలతో ఉంటారని పురోహితులు చెబుతున్నారుజనవరి 31న మాఘమాసం ప్రారంభమై ఫిబ్రవరి 28తో ముగియనున్న ఈ మాఘమాసంలో ఏకంగా 11 మంచి ముహూర్తాలు ఉన్నట్లు పండితులు తెలుపుతు న్నారు.. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జంటలు పెళ్లిపీటలు ఎక్కి మూడుముళ్ల బంధంతో ఒక్కటి కానున్నాయి.. వివాహ బంధంలోకిఅడుగు పెట్టేందుకు యువతీ యువకులు సిద్ధమవుతుండగా, వివాహ వేడుకలకు కళ్యాణ మండపాలు, పురోహి తులు, క్యాటరింగ్, పూల మండపాలువారు ఎవరి పనిలో వారు బిజీ అయ్యారు.. గతేడాది డిసెంబరు 27 నుంచి మంచి ముహూర్తాలు లేకపోవడంతో వివాహాది శుభకార్యాలకు అవకాశం లేకుండా పోయింది.. అయితే జనవరి 31నుండి గృహ ప్రవేశాలకు మంచి సమయం రావడం జరిగింది..ఇది కూడా 25 రోజులు తరువాత వచ్చింది.. అలాగే ఫిబ్రవరి 2వ తేదీ నుంచిపెళ్లిళ్లకు కలిసి వస్తుందని పురోహితులు చెబుతున్నారు..

**ఈ నెలలో సుముహూర్తాల తేదీలు:**

ఈ మాఘమాసంలో శనివారం మొదలై, ఫిబ్రవరి నెల 2, 7, 8, 14, 15, 18, 20, 21, 22, 23 తేదీల వరకు మంచి ముహూరాలుఉన్నాయని పురోహిలు తెలుపుతున్నారు.. ఈ మాసంలో హడావుడిగా తేదీలు నిర్ణయించుకుని ఆయా రోజుల్లో పెళ్లిళ్లు చేయడం కష్టం అవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు..

## అధైర్య పడొద్దు వెంటనే పరిష్కరిస్తాం



**నంద్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:**

మీ కుటుంబంలో గ్రామంలో సమస్య ఉందని మీలో మీరే బాధపడకుండా దానిదే మంత్రి దృష్టికి తీసుకెళ్తే అక్కడికక్కడే ఊర్లోనైనా లేదా అక్కడి అధికారి చేతగాని వెంటనే సమస్యలు మా దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తాం.. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ఉన్నాడంటే అక్కడ వందలాది మంది ప్రజలు చేరుకొని తమ సమస్యలను పరిష్కరించమని కోరుతూ.. ఉదయం నుంచి రాత్రి వరకు వారి మధ్యన ఉంటూ సమస్యల కొరకై వచ్చిన అర్జీలను తీసుకొని పరిష్కార మార్గము చూపేందుకు అనునిత్యం ప్రజా సేవలో అంకితం అవుతున్నారు. గత రెండు మూడు రోజుల నుండి మంత్రి బిసి తన సొంత సమస్యలను పక్కనపెట్టి నియోజకవర్గ ప్రజల సమస్యలను వారి నుంచి వచ్చిన అర్జునుడు స్వీకరిస్తూ మీరామం లేకుండా గడుపుతున్నారు. ఒకపక్క అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మరో పక్క ప్రారంభోత్సవాలు చేస్తూ క్షణం తీరిక లేకుండా ప్రజాసేవలో ఉన్నాడు.

## ధ్యానం జీవితంలో భాగమవ్వాలి..

**: మంత్రి టి.జి భరత్**

**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ధ్యానం చేయడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని గాంధీ నగర్లో ఉన్న ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో భగవంతుని ప్రదర్శన శాలను ఆయన ప్రారంభించారు. ఈ ప్రదర్శన శాలలో విగ్రహాల కోసం టిజివి సంస్థల తరుపున రూ.5 లక్షలు గతంలో విరాళమిచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ మెడిటేషన్ చేయడం అలవాటుచేసుకోవాలన్నారు. ఆరోగ్యం బాగుంటే ఎన్నో మంచి పనులు చేయవచ్చున్నారు. ఈ ధ్యాన కేంద్రంలో తాము భాగస్వాములు అవ్వడం తమ అదృష్టమన్నారు. సేవ చేసుకునేందుకు పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



## చిన్నటేకూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం చిన్నటేకూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొని పింఛన్లను పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల 1వ తేది ఖచ్చితంగా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నార న్నారు. అదేవిధంగా కొత్తగా ఆర్జీలు పెట్టుకున్నవారికి ప్రతినెల పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఓ ప్రైవేట్ స్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో కల్లూరు మండల ఎంపీడిఓ జి నాగశేషాచల రెడ్డి పాల్గొని ఒక్కరోజులోనే 5735 పెన్షన్లు పంపిణి చేసి 95.75 శాతం పూర్తిచేశామన్నారు.



## నల్లమలలో ఉపాధి అవకాశాలు కోల్పోతున్న చెంచు గిరిజనులు..!?

**: మహాశివరాత్రి, ఉగాది పండుగల కోసం ఎదురుచూపులు**

**: అడవి సంపదను కొల్లాగొడితే చట్టాలతో చెంచులకు చుక్కలు**

**: ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి కార్యాలయం దగ్గర ఆందోళన చేసిన చెంచు గిరిజనులు**




**ఆత్మకూరు,ఫిబ్రవరి01, ప్రభాతవార్త:**

ఎన్నో శతాబ్దాల కాలం నుంచి నల్లమల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంచు గిరిజనుల జీవన స్థితిగతులపై అధికార యంత్రాంగం ప్రజా పాలకులు చిన్నచూపు చూస్తు న్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. గూడెలలో అభివృద్ధికి నోచుకోని చెంచు గిరిజనుల ఆర్థిక వనరులపై మాట్లాడే నాదుడే కరవైయ్యారని చెప్పవచ్చు. గతంలో అడవిలో నివశించే చెంచు గిరిజనులు అడవి ఫలాలను అడవి సంపదతో జీవన శైలిని కొనసాగించేవారు. టెక్నా లాజి మారుతున్న నేపథ్యంలో గిరిజనుల స్థితిగతులు ఎక్కడా వేసిన గొంగళి అక్కడే ఉందని చెప్పవచ్చు. అటవీశాఖ అధికారుల అనుమతులతో గతంలో ఎదురుబొంగులు, పట్టుడు కర్రలు వంటి చిన్న చిన్న వ్యాపారాలను కొనసాగించేవారు. అటవీ హక్కుల చట్టాలు నిబందనలు అధికంగా ఉండడంతో టైగర్ రిజర్వు ఫారెస్టు లోకి అనుమతులు లేకపోవడంతో చెంచు గిరిజనుల జీవనోపాధి నల్లమలలో కుంటుపడిందని చెప్పవచ్చు. శ్రీశైలం ఐటిడిఏ కార్యాలయం నుంచి చెంచు గిరిజనులకు గత టిడిపి ప్రభుత్వం లో వివిద రకాల సబ్సీడి రుణాలు అందించేవారు. గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో రుణాల మాట లేనేలేదు. ఒకవైపు అధికార యంత్రాంగం చెంచులను అన్ని విదాల అభివృద్ధి చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కోటను అందిస్తున్నప్పటికి నల్లమల అటవీ ప్రాంతంలోని కొందరు చెంచు గిరిజనులు అడవిని నమ్ముకొని వారి జీవన ఉపాధి కోసం కష్టపడుతున్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని వన్యప్రాని అటవీ డివిజన్ కార్యాలయం ముందు బైర్లూటి, నాగులూటి, పలు గూడెల చెంచు గిరిజనులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. చెంచు గిరిజనులపై అక్రమ కేసులు, మరో వైపు బ్రతుకు బండి నడవని చెంచులకు అటవీ హక్కు చట్టాల ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేస్తుండడం విశేషం.

**చెంచు గిరిజనులకు మహాశివరాత్రి, ఉగాది పండులకే వీరి వ్యాపారాలు...**

శ్రీశైలంలో ప్రసిద్ధి గాంచిన బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పాదయాత్రగా తరలి వెళ్లే భక్తాదులు ఈ నల్లమల చెంచు గూడెల మీదనే వెళ్లాల్సి ఉంటుంది. చెంచు గిరిజనులు తమ జీవనం కోసం వివిద వ్యాపారాలను నిర్వహించుకునేందుకు ముందుకు వెళ్తారు. అయితే ఒకవైపు అధికార యంత్రాంగం మరోవైపు అటవీశాఖ అధికారుల అనుమతులు కోసం కార్యాలయ చుట్టు వేచి చూడాల్సిందే. మరో వైపు ఇతర రాష్ట్రల నుంచి పాద యాత్రగా తరలి వచ్చే కన్నడికుల కోసం ఎదురు చూసే నల్లమల గిరిజనుల వ్యాపారం మరోసారి కొనసాగుతుంది. ఈ రెండు పండుగలతోనే దాదాపు సంవత్సరం పాటు చెంచు గిరిజనులు ఎదురు చూస్తు ఉంటారు. ఏది ఏమైన్నప్పటికి నల్లమలలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధి ఆర్థిక వనరులపై అధికార యాంత్రంగం పాలకులు పనిచేయాలని పలు గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వాని కోరారు.

## వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సమావేశం

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యవర్గ సమావేశం కర్నూలు బిర్లా గేట్ సమీపంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం నందు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి వైఎస్సార్ సీపీ పెద్దలు మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ రాయలసీమ కన్వీనర్ పులివెందుల సతీష్‌రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆలూరు వీరుపాక్షి, మాజీ ఎమ్మెల్యేలు సాయి ప్రసాద్‌రెడ్డి, కంగాటి శ్రీదేవి, నగర మేయర్ బి వై రామయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, కూడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కెడిసిసి బ్యాంకు మాజీ వైస్ చైర మ్న్ ఎస్వీ విజయ మనోహర్, ఆదిమూలపు సతీష్, మంత్రాయం నియోజకవర్గ ఇంచార్జీ ప్రదీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు కర్నూలు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు



పాల్గొని కూటమి ప్రభుత్వంపై పలు విమర్శలు చేస్తు ఇచ్చిన హామీలను ఆటకెక్కించి రైతులను నట్టేట ముంచుతున్నారని ధ్వజమెత్తారు.

## వసంత పంచమికి ముస్తాబైన.. కొలనుభారతి క్షేత్రం..!

**- నేడు వసంతపంచమి**

**- 50 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు**



**కొత్తపల్లె, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

నల్లమల కొండల్లో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో ఆదివారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. రాష్ట్రంలో ఏకైక సరస్వతీ క్షేత్రం కొలనుభారతి క్షేత్రం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. శ్రీశైల దేవస్థానం నుంచి సరస్వతీ అమ్మవారికి పట్టువస్త్రాలు అందించడంతో అమ్మవారి పుట్టిన రోజు వేడుకలు ప్రారంభం అవుతాయి. అమ్మవారిని సరస్వతీదేవి అలంకరణలో అలంకరించి ఛారుఘోషిని నది జలంతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన మహా మంగళహారతి నిర్వహించాక అక్షరాభ్యాసాలు ప్రారంభం అవుతాయి. భక్తులక ఇబ్బంది తలెత్త కుండా క్యూలైన్లు, తాగునీరు, భోజన వసతి ఏర్పా ట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. శనివారం ఆర్డీఓ నాగజ్యోతి ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, కొత్తపల్లె తహశీల్దార్ ఉమారాణి, డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, ఆలయ ఇఓ రామలింగారెడ్డి, కొత్తపల్లె ఎస్ఐ కేశవ,గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డిఎస్పీ, ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్ఐలతో పాటు మరో 50 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏరా ్పట్లు చేసినట్లు ఎస్ఐ కేశవ తెలిపారు.

## అరచేతిలో.. ప్రాణాలు..!

- దుందిబిలో చీకటి దందా దేవుడెరుగు?
- ఇసుక ట్రాక్టర్ల అతివేగాన్ని నియంత్రించేదెవరు
- కునుకు లేకుండా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వ్యవసాయ పొలాలకువెలుతున్న రైతులు





**ఆలూరు రూరల్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**

హద్దు మీరి గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా బాధ్యతతో పనిచేయాలని కూటమి ప్రభుత్వం ఒక కారా ్యలయాన్ని ఏర్పాటుచేసి కారా ్యలయాల్లో సిబ్బందిని నియమించి బాధ్యతలు అప్పగించారు. కాని ఆలూరు రూరల్ ప్రాంతాల్లో ఆ వ్యవహారానికి విరుద్ధంగా కొనసాగుతోంది. మండలానికి వ్యవసాయ సాగుకు కొండంత అండగా ఉన్నా కల్లివంక, హత్తిబెళగల్ మరియు అగ్రహారం వ్యవసాయ సాగుకు కొండంత అండగా సాగునీరుతోపాటు ఇళ్ల నిర్మాణం కోసం ఆలూరు మండలంలో వాగు నుంచి ఇసుక తెచ్చుకుని ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్నారు. కాని మండలంలో వాగును మాఫియా తోడేసినప్పటికి ట్రాక్టర్ వాహనచోదకులు అతివేగంగా వెలుతుండడంతో వాటిని కట్టడి చేసేందుకు అధికారులు కరువయ్యారు. ఈ ప్రాంతవాసులు వ్యవసాయ పొలాలకు వెళ్లే ముందు నడుచుకుంటూ మొలగవెల్లి రస్తాకు మరియు గుంతకల్ రస్తాకు మరియు బళ్లారి రస్తాకు కూలీలతోపాటు వాకర్స్ కూడా వాక్ చేస్తుండడంతో ఆ ట్రాక్టర్ వాహనాల స్పీడ్‌ను చూస్తుంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పొలాలకు వెలుతున్నామని కొంత మంది రైతులు ఆరోపిస్తు న్నారు. అతి వేగాన్ని నియంత్రించే అధికారులు దేవుడెరుగు గ్రామాల్లో నిద్రలేక కునుకు లేకుండా చేస్తుండడంతో గ్రామ ప్రజలు అల్లాడిపోతున్నారు. అంతేకాకుండా ట్రాక్టర్ డ్రైవర్ల అతివేగంతోపాటు భారీ శబ్దాలతో స్పీకర్లు పెట్టుకుని వస్తుండడంతో నిద్ర భంగం జరుగుతుందని రైతులు ఆరోపిస్తు న్నారు. అయితే రూరల్ ప్రాంతాల్లో ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వెలుతున్న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే నియంత్రించే అధికారులు కొంత మంది రాజకీయ నాయకులను, ద్వితీయ శ్రేణి నాయకులను మంచి చేసుకుంటే సరిపోతుందిలే అని వారు వ్యవహరిస్తున్నారు.

**రాత్రి సమయంలో అడ్రస్‌లేని పెట్రోలింగ్ సిబ్బంది :** గతంలో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో రాత్రి పూట పెట్రోలింగ్ చేసేవారు. అయితే ప్రస్తుతం ఎందుకు పెట్రోలింగ్ నిర్వహించడంలేదని ఆయా గ్రామాల ప్రజలతోపాటు నాయకులు ప్రశ్నిస్తు న్నారు. ఇంత ఇసుక మాఫియా జరుగుతున్నా పెట్రోలింగ్ సిబ్బంది అడ్రస్ లే కుండా పోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల సమీపంలో ఉన్న ఇసుక రీచ్‌లు నుంచి ఎద్దుల బండి ద్వారా ఉచితంగా ఇసుకు తోలుకునేందుకు కూటమి ప్రభుత్వం అనుమతిచ్చింది. అయితే దీన్ని అదునుగా చేసుకుని ఇసుక మాఫియా రాత్రింబవళ్లు ఇసుక ట్రాక్టర్లల్లో తరలిస్తూ బ్లాక్ మార్కెట్‌లో అమ్మి సొమ్ము చేసుకుంటురన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## నష్టాలలో వైన్ షాపు.. యాజమానుల.. కష్టాలు..!

**: అప్పుల ఉబిలో కూరుకపోతున్న యాజమానులు**

**: 20శాతం ప్రభుత్వం అందించే మార్జీన్ కోసం ఎదురుచూపులు**

**: ఒకరోజు ఆలస్యం అవుతే లక్షలో మూల్యం చెల్లించకతప్పదు**

**: ప్రభుత్వం చెప్పింది ఒకటి... చేసేది మరోకటి అంటూ విమర్శలు..**



**ఆత్మకూరు,ఫిబ్రవరి01, ప్రభాతవార్త:**

మద్యం టెండర్లు వేశాక ఒక మాట వేయకముందు మరో మాట చెప్పి చేతులు దులుపుకున్న ప్రభుత్వానికి మద్యం షాప్ టెండరులలో దక్కించుకున్న యాజమానుల కష్టాలు, నష్టాలలో వైన్ షాఫ్‌లు కొనసాగుతన్నాయనే ఆరోపణలు అధికంగా వినిపిస్తు న్నాయి. ఆత్మకూరు పురపాలక సంఘం 3 వైన్‌షాపులు టెండరుల ద్వారా చేజిక్కించుకున్నారు. రూరల్ 2 షాపులు ఉన్నప్పటికి గీతాకార్మికుల రిజర్వేషన్ క్రింద మరోషాఫ్ టెండరులు వేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టింది. ప్రభుత్వం ఇస్తున్న మార్జిన్ సరిపోకపోవడంతో అధికారులపై వైన్‌షాఫ్‌ల యాజమాన్యలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 20శాతం మార్జిన్ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందనే విషయం కోసం ఎదురు చూస్తున్నారు. లక్షల రూపాయాలు అప్పు తీసుకోని వచ్చి వైన్‌షాప్‌లు నడిపించే స్థితికి వచ్చిందనే చెప్పవచ్చు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సీడి మార్జిన్‌లపై ఆశాగా వచ్చిన వైన్‌షాఫ్ యాజమానులకు బాడుగులు చెల్లించలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎప్పుడు 20శాతం మార్జిన్ అందిస్తా అనే విషయం కోసం ఎదురుచూస్తున్న నేపధ్యంలో మరి కొంత మంది వైన్‌షాఫ్‌ల యాజమానులు కోర్టులను ఆశ్రయించే స్థితికి వచ్చింది. ఎక్సైజ్‌శాఖ అధికారుల నిబందనలకు అనుగునంగానే వైన్‌షాప్‌లు నడిపిస్తున్నప్పటికి ఆ శాఖ అధికారులతో తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు. సిట్టింగ్‌కు అనుమతులు లేకపోవడంతో వైన్‌షాప్ యాజమానులకు లాబాలు రావాల్సిన ఆదాయం నష్టాలలో జరుగుతున్న విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైన్నప్పటికి మందు బాబుల కోసం టెండరు రూపంలో అందించిన బ్రాండ్ల వైన్‌షాఫ్ యాజమానులను అధిక వడ్డీలతో నడివిరిచే విదంగా అప్పులు పాలు చేస్తున్నట్లు సమాచారం.

## అర్హులైన లబ్దిదారులకు కూటమి ప్రభుత్వంలో పెన్షన్ల పంపిణి

**టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి**
**శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పంపిణి**



**ఆత్మకూరు, ఫిబ్రవరి01, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాలంటరీ వ్యవస్థలేపోయిన ఒకరోజులోనే అర్హులైన లబ్దిదారులందరికి పెన్షన్ల పంపిణి విజయవంతంగా చేపట్టే విదంగా చొరవ తీసుకున్నామని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పెన్షన్ల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పెన్షన్ల పంపిణిలలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శిలతో కలసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెన్షన్లు పంపిణి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థా ద్వారానే పెన్షన్ల పంపిణి కొనసాగుతుందనే మాటలను కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటను తిప్పికొట్టిన విషయాని గుర్తు చేశారు. అర్హులైన లబ్దిదారులకు నూతన పెన్షన్లు మంజూరు చేసే విదంగా పెన్షన్ల పంపిణి కార్యక్రమాలు చేపడుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు శ్రీరామ్‌రెడ్డి(చిన్న), లింగస్వామి, రాంప్రసాద్‌రెడ్డి, సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, బాస్కర్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ పోరును విజయవంతం చేయండి

**-వైకాపా ఇన్‌చార్జ్ డా.దారా సుదీర్**



**నందికొట్కూరు, ఫిబ్రవరి 1, ప్రభతవార్త:** ఈ నెల 5వ తేదీన జరిగే ఫీజురియంబర్స్‌మెంట్ పోరును విజయవంతం చేయాలని నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ డా.దారా సుధీర్ పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక పార్టీ కార్యాలయం వద్ద పోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు దాటుతున్న ఇంత వరకు విద్యార్ధులకు చెల్లించాల్సిన ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయలేదని దీంతో విద్యార్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, విద్యా దీవెనకు రూ.2800 కోట్లు, వసతి దీవెనకు రూ.1100 కోట్లు, మొత్తం రూ.3900 కకోట్లు విద్యా సంస్థలకు చెల్లించాల్సి ఉందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పంధించి పీజులు చెల్లించాలని లేని పక్షంలో 5వ తేదీన విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున పోరులో పాల్గొని ప్రభుత్వ విదానాన్ని ఎండగడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎం.సురేష్ యాదవ్, నియోజకవర్గం విదార్థి విభాగం అధ్యక్షులు అబ్దుల్లా, వైకాపా నేతలు నాగర్జునరెడ్డి, తిరుమలేష్‌రెడ్డి, జగతిరెడ్డి, కాటం వెంకటరమణ, ఉపేంద్రరెడ్డి, అశోక్‌రెడ్డి, మార్కెట్ రాజు, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు అవగాహన సదస్సు

**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025 లో భాగంగా జిల్లా రవాణా శాఖ నంద్యాల వారి ధ్వర్యంలో పట్టణంలోని ఆర్.జి.యం.ఇంజనీరింగ్ కళాశాలలో వాహన చోదకులకు మరియు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికరి శ్రీకాంత్,ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మాట్లాడుతు వాహనాలు నడుపుతన్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు రోడ్డు భద్రత నియమాలను పాటించడం వంటి పలు సూచనలు అంధించడం జరిగింది.కళాశాల డీన్ డి.వి..అశోక్‌కుమార్, హెచ్.ఓ.డి.డాక్టరర్.తిరుపతిరెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ హార్షవర్ధన్‌రెడ్డి, కళాశల వాహనచోదకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నరు.

## బొమ్మిరెడ్డిపల్లిలో నిర్వహించే బండలాగుడు పోటీలను విజయవంతం చేయండి-జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు

**-ఈనెల2న పామయ్య తాత తిరుణాల మహోత్సవం,3న అఖిల భారత ఒంగోలు జాతి బండలాగుడు పోటీలు**



**వెల్దుర్తి, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెల2న పామయ్యతాత తిరుణాల మహోత్సవం గ్రామపెద్దలు,భక్తులతో కలిసి నిర్వహిస్తున్నట్లు మాజీ మండల అధ్యక్షులు యం.శైలజసుబ్బ రాయుడు, జిల్లాతెదేపా నాయకులు యం. సుబ్బరాయుడు అన్నారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి2న ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి శ్రీ సీతారాముల చెక్కభజన బృందం చే నిర్వహించబ డునన్నారు. ఫిబ్రవరి3న సోమవారం పామయ్యతాత తిరుణాల సందర్భంగా అఖిల భారత ఒంగోలు జాతి కోడెల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్, డాక్టర్.కెక్రిష్ణమోహన్‌లు హాజరవుతున్నారన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటిబహుమతి రూ.50వేలు,రెండోబహుమతి రూ.40వేలు,మూడోబహుమతి రూ.30వేలు, నాల్గవబహుమతి రూ.20వేలు,ఐదోబహుమతి రూ.10వేలు,ఆరోబహుమతి రూ.5వేలు బొమ్మిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు దాతలుగా ఉండి అందజే యనున్నామన్నారు.ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు యం.రామాంజనేయులు (7981820071), కోదండపాణి (9502188282) ,యం. శ్రీనాథ (9502447140), యం.జి.నాగరాజు( 9676515456)అను వారి నెంబర్లకు సంప్రదించి 3న ఉదయం 10గంటలలోపు రూ.500 ఎంట్రీ ఫీజుతో పేరు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామాంజనేయులు, కోదండపాణి,శ్రీనాథ్, నాగరాజు,భరత్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శోభమ్మ కాలనీలో పింఛన్ల పంపిణిలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ, ఫి బ్రవరి 1, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని శోభమ్మ కాలనీలో శనివారం పింఛన్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొని పింఛన్లు పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల్లాగా ఒకటవ తేదినే ఖచ్చితంగా పింఛన్లు పంపిణి చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. రూ.200 పెన్షన్‌ను రూ.2 వేలు పెంచిన ఘనత టిడిపిదే అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య పెన్‌సన్ రూ.4,000లకు, వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు, మంచం నుండి లేవలేని వారికి రూ.15వేలు పెంచి ప్రజల గుండెల్లో సిఎం చంద్రబాబు నాయుడు నిలిచారని పేర్కొన్నారు.

## ఎక్సైజ్ సిఐ మంజులతో ఏఎస్సైలు చంద్రమోహన్,సిబ్బంది

**కర్ణాటక మద్యం రవాణా కేసులో ఇద్దరి అరెస్టు**
**--కారుతో పాటు,మద్యం బాటిళ్లు సీజ్..**



**వెల్దుర్తి, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** మండలంలోని యల్.నగరం గ్రామ సమీపంలో కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న కేసులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన కర్ణగౌడ్,అహమ్మద్ హుస్సేన్ అనే ఇద్దరిని అరెస్టు చేసినట్లు కోడుమూరు ఎక్సైజ్ సిఐ మంజుల తెలిపారు.ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న ఇండికా మాంజా కారును,అందులో ఉన్న 25 బాక్సుల ఒరిజినల్ ఛాయిస్ విస్కీ టెట్రా ప్యాకెట్స్(2400 బాటిల్స్)ను సీజ్ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రమోహన్,లక్ష్మి,హెడ్‌కానిస్టేబుల్స్ జగదీష్,సాయి,భూలక్ష్మి,సుజాత,నాగయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సారధ్యంలోనే రాష్ట్రంలో సంక్షేమం



**చాగలమర్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోనే పేద ప్రజలకు సంక్షేమం అమలవుతుందని టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు ఎంఎస్ అన్సర్ బాషా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో 4వ ఎంపిటిసి ఇంచార్జ్ జట్టి నాగరాజు ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణి కార్యక్రమానికి ఆయన హాజరయి పెన్షన్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన 7 నెలల్లోనే చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలకు ముందడుగు వేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వృద్యాప్ప పెన్షన్లు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, మంచానపడ్డ వారికి రూ.15 వేలు అందించడం జరుగుతుందన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. ల్యాండ్ టైటిలింగ్ రద్దుచేసి ఉచిత ఇసుకను అమలుచేస్తున్నామన్నారు. డ్వాక్ర మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.10 లక్షలు పెంచామని, ఇంటర విద్యార్థులకు కూడ మధ్యాహ్నభోజన పథకం అమలుచేస్తున్నామన్నారు. పేదవారికి అన్నం పెట్టాలన్న ఉద్దేశ్యంలో రూ.5లకే అన్నక్యాంటీన్ అమలుచేశామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తు ముందుకెళ్తుంటే ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మౌలాలి, జల్సా గౌస్, రాజేంద్ర, కామిశెట్టి రమేష్, గఫార్, గాంధీ, వీరయ్య, జట్టి సురేష్, సాయి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె దగ్ధమైన బాధితులకు ఆర్థిక సాయం అందజేత



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి01, ప్రభాతవార్త;** గత ఐదు రోజుల క్రితం ఆదోని పట్టణంలోని జలగరి వీధిలో గ్యాస్ సిలిండ్‌పేలి దగ్ధమైన గుడిసె బాధితులకు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆదేశాల మేరకు శనివారం బాధితులకు గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్‌కృష్ణ మాట్లాడుతూ తెలుగు లక్ష్మి మరియు గంగమ్మ కుటుంబాలకు స్థానిక భారత్ గ్యాస్ ఏజెన్సీ వారితో ఫోన్ ద్వారా ఆదోని ఎమ్మెల్యేతో మాట్లాడి వారికి ఆర్థిక సాయం అందించేలా చేశారని తెలిపారు. బాధితా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు, భారత్ గ్యాస్ యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రమాకాంత్, బీజేపీ బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీనివాస ఆచారి, వాల్మీకి సాయి ప్రసాద్, చంద్రమోహన్, శ్రీకాంత్, జలగలర వీధి కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాజీనామాల తర్వాత రాజకీయ సన్యాసం ఎప్పుడు చేస్తావో చెప్పు...

**- సూటిగా ప్రశ్నించిన ఆదూరి విజయ్‌కృష్ణ**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి01, ప్రభాతవార్త;** మున్సిపల్ కౌన్సిల్ హాలులో శుక్రవారం జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు రఘునాథ్‌రెడ్డి, నరసింహులు వట్లాడిన తీరును ఆదోని బీజేపీ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్‌కృష్ణ అన్నారు. ఈ మేరకు శనివారంఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాటి కౌన్సిలర్ అందులో మహిళా కౌన్సిలర్ అయిన లలితమ్మను ఏకవచనంతో మాట్లాడుతూ రాజీనామా చేయాలని, బయటకు వెళ్లిపొమ్మని, అర్థరహితమైన వ్యాఖ్యలు చేశరన్నారు. అసెంబ్లీ ఎన్నికల పబ్లిక్ మీటింగ్‌లో సాయి ప్రసాద్‌రెడ్డి ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన మాటలను గుర్తు చేశరు. సాయి ప్రసాద్‌రెడ్డి రాజకీయంగా దూరంగా ఉంటానని, తాను చెప్పిన మాట మీద నిలబడి ప్రజలకు ప్రకటిస్తే అదే రోజు లలితమ్మ రాజీనామా చేస్తారని తెలిపారు. భూ కబ్జాలను ఆదోనిలో అడ్డాగా మార్చింది వైసీపీ పార్టీనే అని గుర్తు చేశరు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి నాయకత్వంలో ఆదోని అత్యంత అద్భుతంగా అభివృద్ధి అవుతుందన్నారు. రిజిస్టార్ కార్యాలయంలో లంచాలు లేకఉడా చేసిన ఘనత పార్థసారథికే దక్కిందన్నారు. అనవసరంగా అసత్యపు ప్రచారాలు మానుకోవాలని రఘునాథ్‌రెడ్డికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమాకాంత్, శ్రీనివాస ఆచారి, సాయిప్రసాద్ వాల్మీకి, ఫర్టిలైజర్ వీరేష్, ఉషారాజు, కౌన్సిలర్ సురేష్, చంద్ర, ఉల్లిద్ర మోహన్, లక్ష్మినారాయణ, అంజయ్‌కుమార్, శ్రీకాంత్, నరసింహులు, బాలముని తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వలంటీర్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి01, ప్రభాతవార్త;** న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో పారా లీగల్ వలంటీర్స్‌గా ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పారా లీగల్ వలంటీర్స్‌ని నియమించడం కోసం ఈ ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. పారా లీగల్ వలంటీర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. కర్నూలు జిల్లా లీగల్‌సర్వీసెస్ అథారిటీ మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీల కర్నూలు యూనిట్‌లో పనిచేయడానికి పారా లీగల్ వలంటీర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించి నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థి ఉమ్మడి కర్నూలు జిల్లా నివాసి అయి ఉండాలని, సామాజిక సేవ, చట్ట అవగాహన, ప్రజా సంక్షేమానికి, అంకితభావంతో ఉన్న వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కనీస విద్యా అర్హత 10వ తరగతి పాసై ఉండాలని, పై స్థాఇ విద్యా అర్హతలు, అనుభవం లేదా చట్ట మరియు సామాజిక సేవల రంగంలో పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు. ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసి ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు, న్యాయ విద్యార్థులు రాజకీయేతర సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సామాజిక కార్యకర్తలు వంటి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు దరఖాస్తు చేయవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు ఫారం కర్నూలు జిలా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంబంధిత మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాల నుంచి పొందవచ్చన్నారు. ఈనెల 5వ తేదీన సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీ అని చెప్పారు.

## మార్చి 8న జాతీయ లోక్‌అదాలత్

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి01, ప్రభాతవార్త;** మార్చి నెల 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ఉంటుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ పేర్కొన్నారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. రాజీమార్గమే రాజ మార్గమని, కక్షిదారులు ఇరువురూ మాట్లాడుకుని జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు పోరాడుతాం - ఆంధ్రప్రదేశ్ విద్యా ప్రదర్శన కమిటీ




**బనగానపల్లె, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు బనగానపల్లె పట్టణంలోని తహసీల్దార్ కారా ్యలయం ఎదుట శనివారం సంస్కరణల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని నంద్యాల జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్, జిల్లా కన్వీనర్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదన్‌లు మాట్లాడుతూ జీవో 117తో ప్రాథమిక విద్య పూర్తిగా నాశనమైందని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు 117జీవోను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను ఆదర్శ పాఠశాలల పేరుతో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వేరే పాఠశాలలకు తరలించడానికి రంగం సిద్ధం చేసిందని వారు విమర్శించారు. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల మరియు ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 6,7,8 తరగతుల్లో 60 మంది విద్యార్థులు పైబడిన పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా మార్చాలని, మిగిలిన ప్రాథమికోన్నత పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలని వారు సూచించారు. ఉన్నత పాఠశాలలో తరగతికి 45 మంది విద్యార్థులు వద్ద రెండో సెక్షన్ చేసి ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన 16,347 ఉపాధ్యాయ పోస్టులను టెట్ మరియు ఎస్సీ వర్గీకరణను సాకుగా చూపించి డీఎస్సీ కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని కావునా వెంటనే డీఎస్సీని నిర్వహించి నూతన నియామకాలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలలకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పించాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక, బోధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విఫలమైన డిగ్రీ కళాశాలల ఆన్‌లైన్ అడ్మిషన్ విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో సంస్కరణలు, పాఠశాలల బలోపేతానికి తోడ్పడాలని తెలిపారు. అలా కాకుండా పాఠశాలల నిర్వీర్యానికి దోహదపడే సంస్కరణలను వ్యతిరేకిస్తామని తెలిపారు. అలాగే 20శాతం ఆదర్శ ప్రాథమిక పాఠశాలల పేరుతో 80శాతం ప్రాథమిక పాఠశాలలను అనాథ పాఠశాలలుగా మార్చడానికి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ కార్యాచరణను రూపొందించి ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు జి.లింగమయ్య, పి.సుబ్బరాయుడు, జె.రామకృష్ణ, జె.వెంకటకృష్ణుడు, కె.రమేష్, ఎస్. పోలియోనాయక్, ఎస్.ఓబులేసు, ఈరన్న, శివయ్య, యాగంటప్ప, రామస్వామి, రఫి, మహమ్మద్ రఫి, ఖాద్రీ, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ



**చాగలమర్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండలం లోని జ్ఞానపురం గ్రామంలోని ఉన్న మండల పరిషత్ పాఠశాలను మండల విద్యా శాఖాధికారి-2 నయంతుల్లా శనివారం అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా అక్కడ పాఠశాలలో హాజరుశాతం పరిశీలించి విద్యార్థుల విద్యాభ్యాసన వారి సామర్థ్యాలు, తరగతి గది నిర్వహణ, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెను ప్రకారం భోజనం వడ్డిస్తునా న్నరా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో రిజిష్టర్‌లను, లైబ్రరి బుక్స్‌లను, ఇష్యూ రిజిష్టర్‌లను కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో 97.19 శాతం పింఛన్ల పంపిణి

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కర్నూలు నగర వ్యాప్తంగా శనివారం 97.19 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి చేసినట్లు నగర పాలక మేనేజర్ ఎన్ చిన్నరాముడు పేర్కొన్నారు. నగరంలో 137 సచివాలయాల పరిధిలో 35.421 మంది లబ్దిదారులుండగా శనివారం సాయంత్రం 6.10 గంటలకు 34.423 మందికి పింఛన్లు అందజేసినట్లు తెలిపారు. మరికొందరు పెన్షన్ దారులు అందుబాటులో లేరని వారికి కూడ త్వరలో పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**చాగలమర్రి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మడలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో ఉన్న కేరళ క్రైస్తవ అనాధ ఆశ్రమంలోని వృద్దులకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గవ్వల తులశమ్మ వర్థంతి సందర్భంగా భర్త పెద్ద తిరుపాలు, కుటుంబ సభ్యులు, వృద్దులకు అనాధ రక్షక్ ఫౌండేషన్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, సావిత్రి, శశిధర్, గీతు, పి రామచంద్ర, భాగ్యలక్ష్మి, చక్రపాణి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి, రాజరాజేశ్వరీ దేవికి మహా కుంభాభిషేక పూజలు..



**దుద్ది(కోసిగి), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దుద్ది గ్రామ పొలిమేరల్లో ఉన్న శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో శనివారం శ్రీ రామలింగేశ్వర స్వామికి, శ్రీ రాజరాజేశ్వరీ దేవికి ఉత్సవాలు నిర్వహకులు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలోని విగ్రహాలకు ప్రాణ ప్రతిష్టత చేసి ఎనిమిది సంవత్సరాల కాలం కావడంతో అష్టమ వార్షికోత్సవంను ఆలయ ధర్మకర్త గుడిసె రామలింగప్ప నేతృత్వంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు ముందుగా ఉదయం నుండి దేవి ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. అలాగే రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి రాజరాజేశ్వరీ దేవికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జ్వాలాభిషేకంతో పాటు పూర్ణహుతి, కుంభమేళ, రామలిం గేశ్వ రస్వామి, రాజరాజేశ్వరీ దేవి సమేత పూల పల్లకిలో ఊరేగించారు..శ్రీ రామలింగేశ్వరస్వామికి, శ్రీరాజరాజేశ్వరిదేవికి కళ్యాణ మహోత్స వాన్ని జరిపించారు. ఈ ఉత్స వాలకు మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి సోదరులు రామకృష్ణరెడ్డి ఈ ప్రత్యేకంగా హాజరయ్యారు. అలాగే కోసిగి దొర వంశస్తులైనశ్రీ మురళీకృష్ణంరాజు దొర ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహిం చారు. వీరితో పాటు ఆదోని టీడీపీ మహిళా నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, శ్రీరాములులతో పాటు కోసిగి టీడీపీ నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డిలు ఈ పూజలకు హాజరై ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జ్ఞానేష్, బసలదొడ్డి ఈరన్న, గుడిసె మంగమ్మ, నాయకులు వక్రాణి వెంకటేశ్వర్లు, జక్కనగేని వెంకటేశ్వర్లు, నాడుగేని తాయన్న, హోళగుంద కోసిగయ్య, చింతకుంట తాయన్న, ఉప్పలపాటి అర్జున్, రామలింగేశ్వరస్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం పట్టివేత

- స్వాధీనం చేసుకున్న కోడుమూరు ఎక్సైజ్ పోలీసులు



**కోడుమూరు,ఫి బ్రవరి 1, ప్రభాతవార్త:** కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం ఎల్.బండ గ్రామ సమీపంలో 95వేల 500 రూపాయల విలువ చేసే కర్ణాటక మద్యంను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సి.ఐ ఎం.మంజుల తెలిపారు. కర్ణాటక నుంచి భారీ స్థాయిలో ఎపి 10ఎయు 4596 వాహనం గల కారులో 25 బాక్సుల కర్ణాటకకు చెందిన అక్రమ మద్యంను తీసుకువస్తున్న విషయం తమకు తెలియగానే తన సిబ్బందితో శనివారం ఉదయం ఎల్.బండ గ్రామ సమీపంలో మాటు వేసి అక్రమ మద్యంను పట్టుకోవడం జరిగిందన్నారు. ఎల్.బండలో జరిగే దేవర కార్యక్రమానికి కర్ణాటక మద్యంను ఇక్కడ విక్రయించేందుకు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ సమీప గ్రామమైన కడగందొడ్డి గ్రామానికి చెందిన కరుణ్‌గౌడ్,హైమత్‌లు అనే నిందితులు అక్రమ మద్యంను తీసుకువస్తున్నారన్నారు. ఈ మేరకు తాము దాడి చేసి అక్రమ మద్యంను స్వాధీనం చేసుకొని నిందుతులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. ఈ దాడిలో కోడుమూరు ఎక్సైజ్ ఎస్.ఐలు జె.లక్ష్మి,చంద్రమోహన్,సిబ్బంది తిరుపాలయ్య,నాగయ్య,జగధీష్,సాయికుమార్,సుజాత,భూలక్ష్మిలు ఉన్నారు.

# ఉర్దూ పాఠశాలలను తొలగించకండి



**ఆలూరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** మండలంలోని ఉర్దూ పాఠశాలలు తొలగించకండి అని ముస్లిం మైనార్టీలు అబ్దుల్ రహిమాన్,నబీరసూల్,నూర్ మొహమ్మద్‌లు ఎంఈఓ చిరంజీవిని కోరారు. ఈ సందర్భంగా శనివారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలోని ఉర్దూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండ పిల్లలు తక్కువగా ఉన్నారన్న సాకుతో ఉర్దూ మాధ్యమ పాఠశాలలను ఇతర మాధ్యమ పాఠశాలలోకి కలిపేయడం సరైన పద్ధతి కాదన్నారు. పాఠశాలలపై పర్యవేక్షణ చేయడం మానేసి ముస్లిం మైనార్టీలకు ఉర్దూ విద్యను అందని ద్రాక్షగా చేయడం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని ఉర్దూ మాధ్యమ పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని వారు ఎంఈఓకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పెద్దలు,ఉర్దూ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఏ కూటమి 7 నెలలకాలంలో సంక్షేమానికి పెద్ద పీఠ



**కోవెలకుంట్ల, పిబ్రవరి 1,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మా ప్రభుత్వం ఏర్పడి కేవలము 7 నెలల కాలమే అయిన కూడా సంక్షేమానికి పెద్ద వేస్తుందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు. శనవారము యన్‌టిఆర్ భరోసా పించనులను రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి స్థానిక సంతపేటలో పంపినీ చేశారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ మా పార్టి అదికారము చేపట్టి 7 నెలలోనే అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడముతో ముందు వరుసలో ఉందన్నారు. వృద్యాప్య పించనులు 3 నుండి 4 వేలకు పెంచిందన్నారు. దివ్యాంగుల పించనులు రెట్టింపు చేసి 6000 అందిస్తున్నదని అలాగే దీపం-2 పథకము ద్వారాఏడాదికి మూడు గ్యాస్‌సిలెండర్లు ఉచితముగా ఇస్తోందని చెప్పారు. మెగా డియస్‌సిని ప్రకటించి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు ని ంపింది.అలాగే కుల వృత్తుల వారికి చేయూత ఇవ్వడానికి బిసి కార్పరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని చెప్పారు. అలాగే కల్లు గీత కార్మికులకు 10శాతం మద్యం షాపునలు కేటియించిందని అర్చకుల వేతనాన్ని రూ 10000వేలనుండి రూ 15000కు పెంచిందన్నారు. దేవాలయాలో ద్వీప దూప నైవేద్యాలకు 5000 నుంచి రూ 10000 నెలకు పెంచిందని చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుని రద్దు చేసింద. ఉచితిసుక పాలసీని అమలు చేస్తోంది. డ్వాక్రా వడ్డీలేని రుణాలు పరిస్థితిన రూ 10లక్షలకుపెంచింది.ఇంటరు విద్యార్తులకు మద్యహ్నా బోజనాన్ని ప్రవేషపెట్టింది. అలాగే అన్నా క్యాటీనుల ద్వారా రూ 5 కే బోజనం ఏర్పాటు చేసిందన్నారు. ఇలా ఏన్నో అసంఖ్యాకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అయన స్పష్టము చేశారు.

# సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయాలి

:- ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక చేయలేమని చేతులెత్తేసిన ముఖ్యమంత్రి రాష్ట్రప్రజలకు క్షమాపణ చెప్పాలి

:- ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మినారాయణ



**ఆలూరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల హామీల అమలును వెంటనే అమలు చేయాలని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మినారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చిప్పగిరి లక్ష్మినారాయణ మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపిస్తే సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు కైలాసం చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. ప్రస్తుత టిడిపి పాలన గత వైకాపా పాలన కంటే అధ్వాన్నంగా తయారైందన్నారు. నిరుద్యోగ భృతి, తల్లికివందనం,అన్నదాత సుఖీభవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఎస్‌సి,ఎస్‌టి, బిసి,మైనార్టీలకు 50ఏళ్లకు పించన్ తదితర సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తామని అదనపు పన్ను చార్జీల భారం మోపారని తెదేపా కూటమి పార్టీలు ఎన్నికల ముందు బారెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక బెత్తెడు హామీలు కూడా అమలు చేయకుండ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిపోయిందని గాడిలో పెట్టేందుకు కొంత సమయం పడుతుందని అంతవరకు సంక్షేమ పథకాలు అమలు చేయలేమని,ప్రజలకు పన్నుల భారం తప్పదని ముఖ్యమంత్రి చావు కబురు చల్లగా చెప్పడం ఓటేసిన ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఇది కచ్చితంగా నమ్మక ద్రోహమని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తప్పించుకోవడం కుదరదని హామీల అమలు చేయడమా..లేక పదవి నుండి దిగిపోవడమా..తేల్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు,చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్,ఉపాధ్యక్షులు కరెంటు గోవిందు,సీనియర్ నాయకులు తుంబళబీడు లక్ష్మన్న, లింగంపల్లి హనుమేష్,యూత్‌కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్,వీరాంజనేయులు, ఆంథోని, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం

**హాలహర్వి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త;** వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శిగా అర్ధగేరి శ్రీనివాసులు శనివారం కర్నూలులోని పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే విరూపాక్షి తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించి జిల్లా కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి, మండలస్థాయి కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామాల్లో 92 శాతం పెన్షన్‌ల పంపిణి



**రుద్రవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అయా గ్రావలోక్ల మొదటి రోజు శనివారం 92 శాతానికిపైగా పెన్షన్‌ల పంపిణి చేయడం జరిగిందని ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మొత్తం కలుపుకొని 6212 పెన్షన్‌దారులు ఉండగా మొదటి రోజు 5737 పెన్షన్లు 92.30 శాతం పంపిణి చేయడం జరిగిందని ఎంపీడిఓ తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీకార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ వేటు

**రుద్రవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండలంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ వేటుపడింది. మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మోహన్‌రాజు, ఆలమూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నాగేంద్రపై సామాజిక తనిఖీల్లో ఆరోణలు రావడంతో సస్పెన్షన్ చేస్తున్నట్లు పిడి జనార్థన్‌రావు సస్పెన్షన్ ఉత్తర్వులు కార్యాలయంకు పంపినట్లు ఎంపీడిఓ భాగ్యలక్ష్మి, ఏపీఓ ప్రతాప్‌లు తెలిపారు. అలాగే శ్రీరంగాపురం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పాములేటిపై ఆరోపణలు రావడంతో షోకాజ్ నోటీసులు జారీచేయడం జరిగిందన్నాఉ. తదుపరి విచారణలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఎంపీడిఓ, ఏపీఓ తెలిపారు.

# విఆర్వోల సంఘం అధ్యక్షునిగా ఉశేన్‌సాహేబ్



**పాములపాడు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పాములపాడు మండలం విఆర్వోల సంఘం అధ్యక్షుడుగా తుమ్మలూరు విఆర్వో ఉశేన్‌సాహేబ్‌ను తహశీల్దార్ సుభద్రమ్మ సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎంపికయిన విఆరో ్వల సంఘం అధ్యక్షుడు ఉశేన్‌సాహేబ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో విఆర్వోలందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకాని వమ్ముకానివ్వనని చెప్పారు. విఆర్వోల సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిస్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈఎన్నికల కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పఠాన్‌బాబు, ఆర్ఐ ఖాజ బీ, విఆర్వోలు పాల్గొన్నారు.

# ఐఎస్ఈవో పరీక్షల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కౌన్సిల్ ఫర్ న్యూట్రింగ్ అకాడమిక్ పొటెన్షియల్ ఇన్ స్టూడెంట్ సంస్థ నిర్వహించిన పరీక్షల్లో స్థానిక మాధవనగర్ నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. స్కూల్ ఏజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం ప్రిన్సిపాల్ అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐఎస్ఈవో పరీక్షల్లో కంప్యూటర్, ఇంగ్లీష్, సైన్స్, జికె మ్యాథ్స్ సబ్జెక్టులపై ప్రశ్నలు ప్రస్తావించగా అందులో పాల్గొన్న 309 మందిలో 271 మంది విద్యార్థులు అర్హత సాధించి నెక్స్ట్ లెవెల్‌కు స్థానం పొందారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఆసియా ఫిరదౌసి(5వ ర్యాంకు) కె కౌసిక్ (7) నిహారిక (17), భువన దీప్ (18), రిషిత (25) ర్యాంకులు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ పాల్గొన్నారు.

# రాష్ట్రపతికి లేఖలు రాసిన అంగన్వాడీ కార్యకర్తలు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ కార్యకర్తలను క్రమభద్దీక రించాలని, గ్రాటిటి అమలు చేయాలని, శనివారం స్తానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రపతికి లేఖలు వ్రాసారు. ఈ సంధర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ,వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్,రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తున్నారని, కోర్టు తీర్పు ప్రకారం ఐసిడియస్‌ను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్ళు అవుతున్న ఇప్పటి వరకు సమస్త ఘాతం చేయకపోవడం దారుణమన్నారు. శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీలకు పనిభారం పెంచడంతో రకరకాల పద్దతులు మానసికంగా ఒత్తిడికి గురి అవుతున్నారని, అధికారులు ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ పాల్గొన్నారు.

# తెల్లవారుజామునే ప్రారంభమైన పించన్ పంపిణీ కార్యక్రమం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం తెల్లవారుజామునే ప్రారంభమైంది. మండలంలోని మీర్జాపురం గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుబ్రహ్మణ్యం అధికారుల అప్పగించిన బాధ్యత మేరకు ఉదయం 5గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవసాయ పనులకు పోతారనే ఉద్దేశ్యంతో తెల్లవారుజామునే పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు.

# పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు బెలుం గ్రామానికి చెందిన బాచం ప్రతాప్‌రెడ్డి అనే వ్యక్తి పై గని విషయంలో దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మరియు సాయిబాబా పై కేసు నమోదుచేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీఓ వరలక్ష్మి



**హాలహర్వి, ఫిబ్రవరి01, ప్రభాతవార్త;** వ్యవసాయ కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని బాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పనులు ప్రవేశపెట్టిందని ఆమె తెలిపారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ప్రతిఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లాలని సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమయ్యారు. గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించి వలసలు అరికట్టాలని ఆదేశించారు. ఈ కారర్రకమంలో ఏపీఓ చక్రపాణిణ, ఆయా గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడలకు నంద్యాల జిల్లా క్రీడాకారులు



**నంద్యాల టెక్కె, 01 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈనెల 2వ తేదిన జరిగే రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ అథ్లెటిక్ మీట్ దివ్యాంగుల క్రీడా పోటీలలో నంద్యాల జిల్లా క్రీడాకారులు పాల్గొంటారని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవికృష్ణ, ఎంపీవీ.రమణయ్యలు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 25వ తేదిన గురురాజ పాఠశాలలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. శారీరక దివ్యాంగులలో హనీఫ్‌ఖాన్, భరత్, దుర్గారావు, అంధుల విభాగంలో శ్రీకాంత్, సోమేశ్వరరెడ్డి, విశ్వనాథ్, మహేష్‌లు 100,200, 400 మీటర్ల పందేలు, లాంగ్ జంప్, షాట్‌ఫుట్, జావెలిన్ త్రో విభాగాలల్లో పాల్గొంటారని తెలిపారు. వీరికి ఎంట్రీ ఫీజు, క్రీడా దుస్తులు, రవాణా సౌకర్యం జిల్లా పారా స్పోర్ట్స్ తరుపున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎంపికైన దివ్యాంగు క్రీడాకారులు పోటీల్లో రాణించి విజేతలుగా నిలచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కోశాధికారి ఆలా మధు, సభ్యులు వీరభరతుడు, శివరామిరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సబ్ జైలును తనిఖీ చేసిన జడ్జి

- ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి
- జడ్జి లీలాసాయి సుభాష్



**ఆదోనిలీగల్,ఫిబ్రవరి01, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని సబ్‌జైలును శనివారం ఆదోని 1వ అదనపు జుడిషియల్ మెజిస్ట్రేట్ లీలాసాయి సుభాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైలులోని ఖైదీల బరాక్స్, కిచెన్, రేషన్ స్టోర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ముద్దాయిల భోజనాలు, వసతులు ఎలా ఉన్నాయని ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయవాది కల్పించే వెసులు బాటు ఉన్నదని, ఎవరికైనా ఆర్థిక స్థోమత లేని వారు లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తామని ముద్దాయిలకు తెలియజేశారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ నజీర్అహ్మద్, కారాగార సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్



**నంద్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల టౌన్ 1వ వార్డులో లబ్ధిదారుకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు...ఈ సందర్భంగా 1 వ వార్డు కౌన్సిలర్ నాగార్జున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .. హరిజనవాడ వీధిలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారుఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదే విధంగా 1000/ రూపాయలు ఉన్న పెన్షన్ 2000/ చేసిన ఏకైక ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/ రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 ఫిబ్రవరి 2025 వ తేదీన నంద్యాల హరిజనవాడలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# శాస్త్రోక్తంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు..

**- హాజరైన కర్నూలు మాజీ ఎంపీ సంజీవ్‌కుమార్..**





**కోసిగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
పద్మశాలి కుల బాంధవులకు ఆరాధ్యదైవమైన శ్రీ భక్త మార్కండేయస్వామి జయంతి వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు..శనివారం తెల్లవారుజామునే ఆలయంలో అర్చకులు వీరేష్ స్వామి, వేదపండితులు గరుడాద్రి వెంకటసుబ్బయ్య శాస్త్రీల ఆధ్వర్యంలో స్వామి వారికి జలాభిషేకం, పంచామృత అభిషేకం, వెండి కవచ అలంకరణ చేసి మంగళహారతులు ఇచ్చి ప్రత్యేక పూజలను చేపట్టారు.. ఇకఆలయ ప్రాంగణంలో వందలాది మంది భక్తి శ్రద్ధలతో ఆ ప్రాంతం మార్కండేయ నామ స్మరణతో నిండి పోయింది.. అనంతరంపార్వతి పరమేశ్వరుల కళ్యాణం వేద మంత్రాల మధ్య మేళ తాళాలతో సాంప్రదాయ బద్ధంగా కమనీయంగా కళ్యాణం జరిపించారు..ఈ ఉత్సవాలకు కర్నూలు మాజీ ఎంపీ సంజీవ్‌కుమార్, రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్‌వో నరసింహులు హాజరై ప్రత్యేక పూజలను చేసారు.. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు యంగలి ఆంజినేయ ఆధ్వర్యంలో హాజరైన ప్రముఖులకు పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేసారు.. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు..

# మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన.. బిజెపి జిల్లా అధ్యక్షుడు



**నంద్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార ్త ప్రతినిధిః**
బిజెపి నంద్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా అభిరుచి మధు ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఫూరూక్‌తో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఇరువురు చర్చించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో దుర్మార్గ పాలన

**- 5న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఫీజు పోరు**



**నంద్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కొనసాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈమేరకు శనివారం నంద్యాల పట్టణంలోని తన స్వగృహంలో 5న జరిగే ఫీజు పోరు కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర ్భంగా శిల్పా రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అల్లకల్లోం చేస్తు విద్యార్థులకు పెనుభారం అయ్యారన్నారు. విద్యార్థులకు అండగా వైఎస్సార్‌సీపీ పార్టీ తరుపున ఫీజపోరు కార్యక్రమం చేపడుతున్నామని అందుకు ప్రభుత్వానికి నిరసనగా ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిది



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని నందికొట్కూరు ఎంఎల్ఎ గిత్త జయసూర్య అన్నారు. శనివారం జూపాడుబంగ్లాలో 40 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును నక్క శేఖర్‌కు ఎంఎల్ఎ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్సకోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోంద న్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందుకున్న బాదితుడు మాట్లడుతూ వైద్య సహాయం కోసం సిఎం చంద్ర బాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడిఓ గోపిక ృష్ణ, డిప్యూటీ తహాశీల్దార్ నాగన్న, సీనియర్ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథజరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, జంగాల పెద్దన్న, సుధాకర్, వెంకటేశ్వరరావు(బాబు), నరసింహ, రఘుయాదవ్, సుబ్బన్న,తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాలలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం

**- ఎంపీ బస్తిపాటి**



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః**
ఉర్దూ పాఠశాలలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పంచలింగాల గ్రామంలోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసి ఉర్దూ పాఠశాలల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రూట నాయకులు 45 మంది విద్యార్థులు ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలను మోడల్ పాఠశాలలుగా అప్డేట్ చేయాలని అలాగే 6,7,8 తరగతులలో 30 మంది విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అభివృద్ధి చేయాలని ఎంపీని కోరారు. స్పందించిన ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిషా ్కరానికి కృషిచేస్తానన్నారు.

# వనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించండి

**: సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార ్త ప్రతినిధిః**
వనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అర్బన్ సచివాలయ సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించేందుకు వనమిత్ర పేరుతో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని ఇందుకోసం 9552300009 మొబైల్ నెంబర్ వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని తెలిపారు. తొలి దశలో 161 ప్రభుత్వ సేవలను అందించనుందని భవిష్యత్తులో 500 రకాల సర్వీసులకు పొడిగిస్తోందని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవల వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన పొంది అమలు చేయాలన్నారు. ప్రస్తుతం దేవాదాయ, పిజిఆర్ఎస్, ఏపీఎస్ఆర్టీసీ, ఎనర్జీ సర్వీసెస్, మునిసిపల్, రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్ శాఖలకు సంబంధించిన సేవలను ప్రారంభించారని వాట్సాప్ ద్వారానే సర్వీసులను అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల సర్వేలను సచివాలయ సిబ్బంది చేస్తున్న నేపథ్యంలో డేటా బేస్ పక్కాగా ఉంటే పాలన సంస్కరణలకు ఉపయోగపడుతుందని తప్పుడు డేటాను నమోదు చేయడం వల్ల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వేలకు సంబంధించి పట్టణ ప్రాంతాలలో 30 వేల యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తిచేసిన ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్లలో 7,285 యూనిట్లు వినియోగంలో లేనట్లు నివేదించారని మరోసారి సరిచూసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్ల అన్నిటిని కూడా ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ కమర్షియల్ కనెక్షన్ ఉన్న ప్రతి సంస్థను కూడా ఎంఎస్ఎంఇ యూనిట్ గా పరిగణించి సర్వే నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హౌస్ హోల్డ్ డేటాను క్యాప్చరింగ్ చేసి జియో కోఆర్డినేట్ చేయాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ డేటాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పరస్పర వ్యవసాయ సంఘాల లబ్ధిదారుల ఈ కేవైసీ ని కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# చాపిరేవుల సంఘటన చాలా దురుదుష్టకరం వారికి అండగా ఉంటాం-మంత్రి




**నంద్యాల, పిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి :**
చాపిరేవుల గ్రామంలో గ్యాస్‌సిలెండరు పేలి ఇద్దరు మృతి చెందగా 8మందికి గాయాలు అయిన సంఘటన చాలా బాదాకరము, దురుదుష్టకరమని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. శనివారము మద్యహ్నాము చాపరేవుల గ్రామానికి అయన వెళ్లి అక్కడ గ్యాస్ సిలెండరు ద్వారా కూలిన ఇళ్లను పరిశీలించారు అనంతరము మృతి చెందిన వారికి సంతాపము ప్రకటించి వారి కుటంబాలకు అండగా ఉంటానని చెప్పారు. అలాగే గాయాలపాలైన వారికి అసుపత్రిలో మెరుగైన వైద్యము అందించాలని అసుపత్రి సూపడెంట్ జిలానిని అదేశించారు. అనంతరము నంద్యాల పట్టణంలోరి నీటి ట్యాంకును మంత్రి పరిశీలించారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో వాటర ట్యాంకి నిదులు కేటాయించి శంకుస్థాపన చేసిన పనులను ప్రారంబించడము జరిగిందని 80శాతము పూర్తయిన పనునలు గతవైసిపి ప్రభుత్వ హయాంలో 20శాతము పనులను పూర్తిచేయకుండా వాటర ట్యాంక్‌ని నిరుపయోగంగా ఉంచారని మండి పడ్డారు. ఐదు సంవత్సరాలు అదికారముఓ ఉన్న వైసిపి అబి వృద్ధి పనులను విస్మరించిచారి అర్బాటాన్ని మాత్రమే నిర్వహించిందని తెలిపారు, వైసిపి ప్రభుత్వ హయం లోపబ్లిటి పుల పనులు నిల అనే చందాన ఐదు సంవత్సరాలు గడిపారన్నారు. గత 2024ఎలక్షన్ టైంలో తెలుగు దేశం పార్టి ప్రభుత్వం అదికారము లోవస్తే వాటర ట్యాంక్‌ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చామని అందులో బాగంగనే ఈరోజు వాటర ట్యాంక్‌ను పరిశీలించామని త్వరలో నిదులు కేటాయించి దానికి అందుబాటులోకి తెస్తామన్నారు. ఈయన వెంట కౌన్సిలరు నాగార్జున పార్టి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల, పిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం నెహ్రు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాజీ మార్కెట్ఫడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, పి పి చిన్న నాగిరెడ్డి, పి పి రాజశేఖర్ రెడ్డి, పి పి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు ముందుగా గ్రామ నాయకులు భాజా భజంత్రీలు తో స్వాగతం పలికారు...ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గోస్పాడు మండలంలోని నెహ్రూ నగర్ లో గ్రామంలో ప్రజలంతా కలిసి శివాలయం ఏర్పాటు చేయడం ఎంతో శుభసూచకమని రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అలాగే రైతులకు మంచి పంటలు గిట్టుబాటు ధర రావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు,సర్పంచ్ శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, పెసల కొండారెడ్డి, వెంకట్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# రథసప్తమి వేడుకలకు సర్వం సిద్ధం



**నందికొట్కూరు,ఫిబ్రవరి1, ప్రభాతవార్త:**
శ్రీ క్రోదినామ సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి ఈ నెల 4 వ తేదీన శ్రీఛాయాఉషా సమేత శ్రీసూర్య నాయణస్వామి వారి కళ్యాణము మరియు రథోత్సవానికి సర్వం సిద్ధం చేసినట్లుగా ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కొలిచిన వారికి కొంగుబంగారలా పట్టణంలోని కోట వీధిలో వెలసిన శ్రీఛాయా ఉషా సమేత శ్రీసూర్యనారాయణస్వామికి ఉదయం 5 గంటలకు స్వామివారికి అభిషేకం, ఉదయం 8 గంటల నుండి10 గంటల వరకు రథసప్తమి దాతల కుంకుమార్చన,ఉదయం 10 గంటలకు స్వామివారి కళ్యాణమహోత్సవం,సాయంత్రం 3 గంటల నుండి పురవీధుల గుండా కళ్యాణమూర్తులు తేరుపై ఆసీనులై భక్తులకు దర్శనమిస్తారని ఆలయ అర్చకులు చిత్తూరు సురేష్‌కుమార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# మార్చి 3 నుండి ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు

**నంద్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలకు జిల్లా విద్యాశాఖాధికారి జనార్థన్‌రెడ్డి షెడ్యూల్ విడుదల చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం అమరావతి వారి అదేశాల మేరకు మార్చి 3వ తేది నుండి 15వ తేది వరకు ఇంటర్మీడియేట్ పబ్లిక్‌పరీక్షల షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయి విద్యార్థులు షెడ్యూల్ ప్రకారం జాగ్రత్తగా గమనించి పరీక్షలకు తప్పనిసరిగా హాజరుకావాలని డిఈఓ జనార్థన్‌రెడ్డి తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మణేకుర్తి గ్రామంలో ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వీరభద్రగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు,విద్యా శాఖ మంత్రి లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. మణేకుర్తి గ్రామంలో తెదేపా నాయకులు ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వికలాంగ,వృద్ధాప్య,వితంతువు పించన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేష్,వన్నూరువలి,పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మిడుతూరులో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం..



**మిడుతూరు ఫిబ్రవరి1,ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మిడుతూరులో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి అమ్మవారి దినోత్సవం భూమా కృష్ణ మోహన్ రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు జరిగాయి. మొదట అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, హోమం, అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంతో పూజారి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. భార్యాభర్తల జంటలు హోమంలో పాల్గొనగా పురోహితులు సుబ్బయ్య వేదమంత్రోత్సవాలు మధ్య సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి కి అఖండ హారతిస్తూ ఆమె ఆశీర్వాదం పొందుతూ ప్రసాదం వితరణ జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ జై వాసవి మాత అంటూ ప్రదక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణ మోహన్ రావు, దొంతు కృష్ణమూర్తి, సత్య మయ్య, యరభం సుదర్శన రెడ్డి, బన్నూరు నాగిరెడ్డి, తువా రామ నాగేశ్వర్ రెడ్డి, కాశయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ విభాగం అధ్యక్షులుగా బోయ రవికుమార్..



**మిడుతూరు ఫిబ్రవరి1,ప్రభాతవార్త:**
నియోజకవర్గ వైకాపా ఆర్టీఐ విభాగం అధ్యక్షులుగా జలకనూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బోయ రవికుమార్ ఎంపికయ్యారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి, నియోజవర్గ వైకాపా సమన్వయకర్త దారా సుధీర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ నన్ను నమ్మి ఈ పదవి అప్ప చెప్పినందుకు, పార్టీ కోసం ప్రజల అభివృద్ధి కోసం, కృషి చేస్తానని రవి చెప్పారు.

# ఫీజుపోరును విజయవంతం చేయండి

**- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి,ఫిబ్రవరి1,ప్రభాతవార్త**
ఈనెల5న వైఎస్సార్‌సీపి చేపట్టనున్న ఫీజుపోరును విజయవంతం చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి విద్యార్థినీ, విద్యార్థులు,వారి తల్లితండ్రులు,విద్యార్థి సంఘం నాయకులు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆమె కర్నూలులోని తన స్వగృహంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,వైకాపా నాయ కులు, కార్యకర్తలతో కలిసి ఫీజుపోరు పోస్టర్‌ను విడుదల చేశారు. స్థానిక రాజవిహార్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి జిల్లాకలెక్టర్‌కు వినతిప త్రం ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలి

**- డిఇవో సామెల్ పాల్**



**కోడుమూరు,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః**
పదవ తరగతి పరీక్షల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణతను తీసుకురావాలని డిఇవో సామెల్ పాల్ సూచించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిఇవో పాఠశాలలో ్ల పనిచేసే ప్రధానోపాధ్యాయులు నాగరాజ కుమారితో పాటు అధ్యాపక బృందంతో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన మార్గాలపై సమీక్షలు నిర్వహించారు. అదే విధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులతో కూడా ఆయన అరగంట సేపు మాట మంతి చేశారు. జిల్లాలోనే కోడుమూరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యధిక ఉత్తీర్ణత శాతంను తీసుకురావలని తెలిపారు. ప్రతి ఒక విద్యార్థి పరీక్షల్లో పోటీ పడి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాజ కుమారితో పాటు అధ్యాపక బృందం డిఇవో సామెల్ పాల్‌ను పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాగమణి,క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.